ప్రజాశక్తి

మంగళవారం 30 మే 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్న జర్నలిస్టులు

అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలి

కలెక్టరేట్ వద్ద ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటీ ధర్నా

3లో

'ది ఇంపోస్టార్' నాటకంలో ఓ సన్నివేశం

పల్లెకోనలో అలరిస్తున్న నాటక పోటీలు

3లో

'రాక్షస పాలనకు అంతం' పేరుతో జనసేన వేసిన ఫ్లెక్సీ

పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం పేరుతో వైసిపి వేసిన ఫ్లెక్సీ

ఫ్లెక్సీల రగడ

- ఒంగోలులో రాజకీయ వైరాన్ని పెంచుతున్న వివాదం
- పెత్తందారులకు, పేదలకు మధ్య యుద్ధం అంటూ వైసిపి..
- 'రాక్షస పాలనకు అంతం.' పేరుతో జనసేన..
- నగరంలో రెండు పార్టీల మధ్య గొడవలకు దారి తీసిన ఫ్లెక్సీల తొలగింపులు..
- పోలీసుల ప్రవేశంతో మరింత ఉద్రిక్తత

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికలు సమీపించే కొద్దీ పార్టీల మధ్య రాజకీయవేడి మరింత పెరుగుతోంది. ఓట్ల కోసం ప్రచారాల్లో కొత్త ఎత్తులు వేయడం ఇక్కడ పార్టీల నడుమ వైరాన్ని పెంచుతోంది. తాజాగా పాలకపక్షం వేసిన పోస్టర్లు.. ప్రతిగా జనసేన వేసిన పోస్టర్లు ఒంగోలులో రెండు పార్టీల మధ్య చిచ్చు రేపాయి. పెత్తందారులకు, పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధం అంటూ వైసిపి పోస్టర్లు పట్టణమంతా వెలిశాయి. మాజీ మంత్రి బాలినేని చిత్రపటాలు వాటి పై ఉన్నాయి. చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ ఫొటోలు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫొటోలతో ఇవి

ఫ్లెక్సీల విషయంపై సిఐ వెంకటేశ్వర్లుతో జనసేన కార్పొరేటర్ రమేష్ వాగ్వివాదం

2లో

200 రోజులు 'ఉపాధి' కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కృష్ణమోహన్

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. మండలంలోని పెదపులివర్రు, ఓలేరు, తూర్పుపాలెం గ్రామాలలో సోమవారం జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి.. కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ పక్క రాష్ట్రాలలో మాదిరిగా కూలీలకు వేతనం రూ.600 ఇవ్వాలని, రోజువారీ పే స్లిప్‌లకు సంబంధించి వేతన బిల్లులు సకాలంలో చెల్లించాలని, కూలీలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫొటో పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు భట్టిప్రోలు మండల కార్యదర్శి జి.సుధాకర్ మాట్లాడుతూ రెండుపూటలా పని విధానంతో ఎండలు తట్టుకోలేక అనేక మంది కూలీలు మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వేసవి అలవెన్సులు, మజ్జిగ, మంచినీరు తదితర సౌకర్యాలు రద్దు చేశారన్నారు. వెంటనే కూలీలకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం. సత్యనారాయణ, కూలీలు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో స్పందన రీఓపెన్ అర్జీలను గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని బాపట్ల కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సోమవారం నాటికి రీ ఓపెన్ కేసుల అర్జీలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక్క పంచాయతీ శాఖలో 15 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఒ కె లక్ష్మీశివజ్యోతి, డిఆర్‌డిఏ పీడీ అర్జున్, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, మత్స్య శాఖ జెడి సురేష్, గృహ నిర్మాణ శాఖ జెడి ప్రసాద్, డిఇఒ రామారావు, డిఎస్ఒ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

కడతేరిన కూలి బతుకులు

- రోడ్డుప్రమాదంలో నలుగురు దుర్మరణం
- గాయాలపాలైన ఇద్దరిలో ఒకరి పరిస్థితి విషమం

మృతిచెందిన నలుగురు యువకులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం, త్రిపురాంతకం

పెళ్లి డెకరేషన్ పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకునే నలుగురు కూలీల బతుకులు కడతేరాయి. ఒక పెళ్లి వేడుకలో మండపం డెకరేషన్ కోసం విజయవాడ నుంచి అనంతపురం వెళ్లి వేడుక అనంతరం తిరిగి కారులో విజయవాడ వెళుతుండగా రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కాటేసింది. త్రిపురాంతకం సమీపంలోకి రాగానే ఆదివారం రాత్రి విజయవాడ నుంచి హిందూపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు అదుపు తప్పి కారును ఢీ కొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన సాయి (26), పిల్లి శ్రీనివాస్ (23), చంద్రశేఖర్ (25), శంకర్ (24), అశోక్‌రాజులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిలో సాయి, శ్రీనివాస్, చంద్రశేఖర్‌లు కారులోనే ఇరుక్కుపోయి మృతి చెందారు. మార్గమధ్యలో శంకర్ చనిపోయాడు. అశోక్, రాజును వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.

అందరూ యువకులే..

వీరంతా 20 నుంచి 30 సంవత్సరాల లోపు వారు. నిత్యం పనులకు వెళ్తేనే పూట గడిచేది. లేకుంటే పస్తులు ఉండాల్సిందే. దీనికి తోడు పెళ్లి ముహుర్తాలు బాగా ఉండే ఆ నాలుగు నెలలే వీరికి సీజన్ మిగతా రోజులన్నీ పనులు ఉండవు. సీజన్‌లో సంపాదించుకొని అన్ సీజన్‌లో కుటుంబాలను 2లో

ఫ్లెక్సీల రగడ

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. ఒంగోలు నగరం లోని ప్రధాన కూడళ్లలో ఈ పోస్టర్లను భారీగా ఏర్పాటుచేశారు. ప్రస్తుతం తెలుగుదేశం నేతలు మహానాడులో ఉన్నందున స్పందించలేదు. అయితే జనసేన నేతలు వెంటనే స్పందించి రంగంలోకి దిగారు. పోటాపోటీగా ఫ్లెక్సీలు వేశారు. 'రాక్షసపాలనకు అంతం.. ప్రజా స్వామ్యానికి ఆరంభం' అంటూ పది తలలున్న సిఎం జగన్‌కు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ బాణం వేస్తున్నట్లు ఈ పోస్టర్ వేశారు. వీటిని పలు చోట్ల కట్టారు. సోమవారం ఉదయం జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్, ఆ పార్టీ కార్పొరేటర్ రమేష్, కార్యకర్తలు తమ పార్టీ ఆఫీసు నుంచి ర్యాలీగా వచ్చి కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ సమీపంలో ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీనిని కొందరు వైసిపి కార్యకర్తలు అడ్డుకున్నారు.

దీంతో రెండు పార్టీల నడుమ గొడవలు మొదలయ్యాయి. వెంటనే పోలీసులు వచ్చారు. పోలీసుల సమక్షంలోనే వైసిపి నేతలు జనసేన ఫ్లెక్సీలను తొలగించారు. ఆగ్రహించిన జనసేన కార్యకర్తలు వైసిపి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగించే యత్నం చేశారు. పోలీసులు అడ్డుకున్నారు. కొందరు జనసేన నాయకులు వైసిపి పోస్టర్‌ను చించారు. దీంతో పోలీసులు జనసేన నేతలను అదుపులోకి తీసుకున్నారు. రెండు గ్రూపుల మధ్య నినాదాలతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. ప్రస్తుతం ఒంగోలులో వైసిపి, జనసేన పార్టీల నడుమ రాజకీయ వైరం తారాస్థాయికి చేరింది.

ఇటీవలే విశాఖ జనసేన కార్పొరేటర్ ఒకరు మాజీ మంత్రి బాలినేనిపైనా, ఆయన వియ్యంకుడిపైనా భూసంబంధ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.. ఆ వ్యవహారం కూడా రెండు పార్టీల వివాదాన్ని బాగా దూరం పెంచింది. బాలినేని ప్రతిగా ఆరోపణలు చేశారు. ఇపుడు వైసిపి ఫ్లెక్సీలు రాజకీయ వైరాన్ని మరింత పెంచుతున్నాయి. పోటాపోటీగా జనసేన రంగంలోకి దిగింది. జిల్లాలో జనసేన ఫ్లెక్సీలు ఎవరూ ప్రింటు వేయవద్దంటూ ప్రింటింగ్ యజమానులకు పోలీసులు ఆదేశాలు జారీచేశారని సమాచారం. ఎవరైనా కట్టినా చర్యలు తీసుకుంటామంటూ ఫ్లెక్సీల యజమానులకు స్పష్టం చేశారని చెబుతున్నారు. ఎన్నికలు ఏడాది ముందుగానే ఇప్పుడు పార్టీలు రాజకీయంగా పైఎత్తులు సాధించేందుకు ప్రచారాలకు దిగారు. చేసిన అభివృద్ధి పనులు చెప్పుకోవడం పాలకపక్ష బాధ్యత. అది కూడా ప్రజాస్వామ్యయుతంగా ఉండాలి. వైరాలు, గొడవలు పెంచేలా ఉండకూడదు.

గతంలోనూ ఎన్నడూ లేని విధానాలు తెరపైకి వచ్చాయి. పాలకపక్షాలు ఇలాంటి ఉద్రిక్తతలు పెంచేలా ప్రచారాలకు దిగడం కూడా సమంజసం కాదనే చర్చ వస్తోంది. వీటిని తిప్పికొట్టే వ్యూహంలో ప్రతిపక్షాలు కూడా సిద్ధమయ్యాయి. అనివార్యం కూడా.. ఇపుడు జనసేన పార్టీ నుంచే ఇలాంటివి వచ్చాయి. తెలుగుదేశం నేతలు ఎలా స్పందిస్తారో చూడాలి. ఎందుకంటే చంద్రబాబును, ఆయన కుమారుడిని పెత్తందారులుగా చిత్రీకరించి పోస్టర్లలో వేశారు. వీటిపైనా తెలుగుదేశం కార్యకర్తల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. జిల్లాలోనూ పలుచోట్ల జనసేన నేతలు ఫిర్యాదులు చేస్తున్నారు. పవన్‌కళ్యాణ్‌ను అవమానించేలా పోస్టర్లు వేయడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక పోలీసుల పాత్ర ఇక్కడ తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

వివాదాలకు తెరలేపిన పోస్టర్లన్నింటినీ తొలగించాలి. ఒక పార్టీ వేసిన వాటినే ప్రస్తుతం తీసేస్తున్నారు. పాలకపక్షం నుంచి వేసిన వాటిని తొలగించకుండా పోలీసులే కాపలా ఉంటున్నారు. దీని వల్ల గొడవలు మరింత పెరుగుతున్నాయి. పోలీసులపైనా ప్రతిపక్షాలు విమర్శలకు దిగుతున్నాయి. ఇప్పటికైనా రాజకీయంగా పార్టీల నడుమ గొడవలకు కారణమైన వివాదాస్పద ఫ్లెక్సీలు అన్నిటినీ తొలగించాల్సిన అవసరం ఉంది. పార్టీలు అధికారం కోసం ఇప్పటి నుంచే ప్రజల మధ్య చిచ్చులు పెట్టే ప్రచారాలకు దిగడం శోచనీయం. ప్రజాస్వామ్యబద్ధంగా పార్టీలు వ్యవహరించాల్సిన అవసరం ఉంది. లేకుంటే శాంతిభద్రతలకూ విఘాతం కలిగే ప్రమాదం లేకపోలేదు.

దిగొచ్చిన వంట నూనెల ధరలు

- స్టాంప్ డ్యూటీ తగ్గింపుతో అందుబాటులో ఆయిల్ ధరలు
- పామాయిల్ లీటర్ రూ.99
- సన్ ఫ్లవర్ ఆయిల్ లీటర్ రూ.118

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మొన్నటి వరకు ఆకాశన్నంటిన వంట నూనెల ధరలు ఇప్పుడు దిగొస్తున్నాయి. ఆరు నెలల క్రితం రూ.200 పలికిన లీటర్ నూనె ధర ప్రస్తుతం రూ.120 దిగువకు చేరింది. సన్ ఫ్లవర్, సోయాబిన్, పామాయిల్ ధరలు బాగా తగ్గడంతో సామాన్యులకు ఊరట లభిస్తోంది. కరోనా విపత్తు ముందు నుంచే వంట నూనెల ధరలు పెరగడం మొదలయ్యాయి. ఒకప్పుడు ఏ ఆయిల్ తీసుకున్న లీటర్ నూనె రూ.100 లోపే ఉండేది. అయితే కరోనా సమయంలో వంట నూనెల ధరలు బాగా పెరిగాయి. ఆ సమయంలో పామాయిల్ ధరలు లీటర్ రూ. 170 చేరింది. సన్ ఫ్లవర్, సోయాబిన్ నూనెమ లీటర్ రూ.180 చేరింది.ఈ నేపథ్యంలో ఉక్రెయిన్, రష్యా యుద్ధం ప్రారంభం కావడంతో వంట నూనెలు ధరలు ఆకాశన్నంటాయి. ఒక దశలో రూ. 200 మార్క్‌ను కూడా దాటాయి.

స్టాంప్ డ్యూటీని తగ్గించడంతో..

పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులను దష్టిలో ఉంచుకున్న కేంద్ర ప్రభుత్వం స్టాంప్ డ్యూటీని గతేడాది ఒకసారి, ఈ యేడాదిలో ఇటీవలే మరోసారి తగ్గించింది. దీనికి తోడు అంతర్జాతీయంగా నూనెల ధరలు తగ్గడం మొదలు కావడంతో దేశంలో ధరలు అదుపులోకి వచ్చాయి. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ రేట్లు పెరగకుండా తరచూ మిల్లుల్లో తనిఖీలు చేయడం, కల్తీలు లేకుండా చర్యలు తీసుకోవడంతో నూనెల ధరలు బాగా తగ్గాయి.

గతంలో పామాయిల్ ధర రూ. 170

తాటి గురవమ్మ, గృహిణి, వేగినాటి కోటయ్య నగర్

కరోనా, ఉక్రెయిన్ యుద్ధం తరువాత ఆయిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా లీటర్ నూనె ధర రూ.170కి చేరింది. ఆరునెలల నుంచి రేట్లు తగ్గుతూ వస్తున్నాయి. ప్రస్తుతం లీటర్ పామాయిల్ రూ.99గా ఉంది. ఆరు నెలలతో పోల్చుకుంటే రూ.70 మేర ధర తగ్గింది.

లీటర్‌పై 70-80 రూపాయలు తగ్గింది

కేశనపల్లి సుబ్బమ్మ, గృహిణి, యర్రగొండపాలెం

ఆరు నెలల నుంచి ఆయిల్ ధరలు తగ్గుతూ వస్తున్నాయి. గతంలో ఏ ఆయిల్ కొనాలన్నా లీటర్ ధర రూ.200కు పైనే ఉంది. ఏమిచేయాలో దిక్కుతోచేది కాదు. నిత్యవసరాల ధరల్లో ఆయిల్‌కే ఎక్కువగా ఖర్చు చేయాల్సి వచ్చేది. ప్రస్తుతం వేరుశనగ మినహా అన్ని రకాల వంటనూ నెల ధరలు తగ్గాయి. గతంతో పోల్చుకుంటే లీటర్‌పై రూ.70-80 మేర తగ్గింది.

ధర పెంచకుండా చర్యలు తీసుకోవాలి

భూసారపు లక్ష్మి, గృహిణి, యర్రగొండపాలెం

ఆయిల్ రేట్లు బాగా తగ్గాయి. ఒకప్పుడు లీటర్ నూనె రూ.200 దాటింది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో రేట్లు బాగా తగ్గుతూ వస్తున్నాయి. వ్యాపారులు రేట్లు పెంచకుండా ఆయిల్ మిల్లుల్లో తరచూ తనిఖీలు చేయాలి. కల్తీలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలకు అందుబాటులో నూనె ధరలు ఉండేలా చర్యలు తీసుకోవాలి.

పోతయ్యగారి పట్టపుపాలెం కాపుగా
వాయిల మురళి ప్రమాణం

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల గ్రామపంచాయతీలోని పోతయ్య గారి పట్టపుపాలెం కాపుగా వాయిల మురళి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. పోతయ్య గారి పట్టపు పాలెంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సముద్ర తీర ప్రాంతంలో 64 పట్టపు గ్రామాలకు కాపులు హాజరయ్యారు. కాపుగా ప్రమాణం చేసిన మురళిని పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు శీలం రాము, సర్పంచి బల్లెల ప్రభాకర్ రెడ్డి, ఎంపిటిసి గొల్లమూడి అశోక్ కుమార్ రెడ్డి , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాపూరి ప్రభావతి, మాజీ సర్పంచి చుక్కా కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

మురళిని అభినందిస్తున్న డాక్టర్ వెంకయ్య

వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి-పొన్నలూరు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ రత్నజ్యోతి ఆధ్వర్యంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి కొండపి నియోజ కవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో వాలం టీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకు అందిస్తూ ప్రతి నెలా 1వ తేదీన అవ్వాతాతలకు పింఛను అందజేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా నిలుస్తున్న వాలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపిపి కొండాబత్తిన మాధవ, కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్లను సన్మానిస్తున్న అశోక్‌బాబు

కడతేరిన కూలి బతుకులు

(మొదటిపేజీ తరువాయి)

పోషించుకుంటున్న పేదలు వీరు. రెండు గంటల్లోపు ఇంటికి వెళ్తామని ఆశతో ఉన్న వారు మార్గమధ్యలోనే మృత్యుబడికి చేరారు. దీంతో వారి కుటుంబాలన్నీ వీధిన పడ్డాయి.

వైపాలెంలో పోస్టుమార్టం నిర్వహించి..

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి మృతదేహాలకు యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సోమవారం పోస్టుమార్టం నిర్వహించి.. బంధువులకు అప్పగించారు. ఇన్‌ఛార్జి సిఐ రాఘవేంద్ర ఆధ్వర్యంలో త్రిపురాంతకం ఎస్సై వెంకట సైదులు కేసు నమోదు చేసుకొని.. దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిర్వహించే యర్రగొండపాలెంలోని ఏరియా వైద్యశాలకు మార్కాపురం డిఎస్పీ అశోక్ వర్ధన్‌రెడ్డి వచ్చారు. పోలీసులకు పలు సూచనలు చేశారు. ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

పేదల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-దర్శి

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు దర్శి ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. దర్శి నగర పంచాయతీలోని 1,2 వార్డులలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, మాజీ సర్పంచి వెన్నపూస శేషిరెడ్డి, వైసిపి నాయకులు యర్రయ్య, రామిరెడ్డి, భాస్కరరెడ్డి, కౌన్సిలర్లు విసిరెడ్డి, మోహన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నోటీసు

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A No.640/2020/O.S.No.41/2019
మరియు
I.A No.641/2020/O.S.No.41/2019
జొన్నలగడ్డ ప్రసాదు ... పిటిషనర్/వాది
V/S
కొంగలేటి వరప్రసాదు(died) మరియు ఇతరులు ... రెస్పాడెంట్స్/ప్రతివాదులు
To
R4 : కొంగలేటి శాంతి సుధామయి, తండ్రి : వరప్రసాద్,
R5: కొంగలేటి సుధాసౌమ్యలత, తండ్రి: వరప్రసాద్
R6: కొంగలేటి నితిష్‌చంద్రజాబ్, తండ్రి: వరప్రసాద్, All are R/o తోటవారి వీధి, యస్‌బిఐ దగ్గర, మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.
మీరు పై కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు తేది.21-06-2023 ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని లేక ఏజెంటు ద్వారా హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షం తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 21-06-2023
జి.టి శివశర్మ,
అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9505400327
స్థలం:దరిశి
తేది:29-05-2023

పల్లెకోనలో అలరిస్తున్న నాటక పోటీలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని పల్లెకోన గ్రామంలో ఎన్టీఆర్ కళా ప్రాంగణంలో జరుతున్న పరుచూరి రఘుబాబు స్మారక 31 వ అఖిల భారత నాటక పోటీలు సోమవారం రెండో రోజు అత్యంత వైభవంగా కొనసాగింది. పల్లెకోన పరిసర ప్రాంతాల నుంచి ప్రేక్షకులు పెద్దఎత్తున ఈ నాటక పోటీలను తిలకించేందుకు విచ్చేసారు. ఈ పోటీలను సినీ రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా మిత్ర క్రియేషన్స్ నరసరావుపేట వారి 'ది ఇంపోస్టార్' అంతా నిజమే చెపుతారు అనే నాటిక ఆకురాతి భాస్కర్‌చంద్ర రచనలో ఎంఎస్ బాషా దర్శకత్వంలో ఈ నాటిక ప్రేక్షకులను అలరించింది. ఒంటరిగా జీవనం సాగించే ఓ మామూలు ఆడపిల్ల కథ. అలకనంద అనే ఆడపిల్ల కుటుంబం నివాసం ఉండే ప్రాంతంలో ప్రభుత్వం ఓ మల్టీ కంపెనీకి ఈ స్థలాన్ని కేటాయిస్తుంది. కంపెనీ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి పేదల ఇళ్ల ఖాళీ చేయించి కంపెనీ ఏర్పాటు చేస్తారు. కానీ చదువుకున్న వారికి, చదువుకోని వారికి ఒకే రకమైన సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాలు మాత్రమే ఇస్తారు. దీంతో అలకనంద అందరి తరపున పోరాడుతుంది. ఫలితంగా అలకనంద జాబ్ పోతుంది. ఇదిలావుండగా అలకనంద జీవితంలోకి పెట్టుబడిదారీ వ్యక్తి ప్రవేశిస్తాడు. అతని కుటుంబ సభ్యులు అలకనంద జీవితాన్ని ఏ విధంగాఛిద్రం చేస్తారో తెలిపేదే ఈ ది ఇంపోస్టార్ నాటిక. అలాగే రెండవదిగా చైతన్య కళా స్రవంతి విశాఖపట్నం వారి సవారి నాటిక అలరింపజేసింది. ప్రతి మనిషి తనకు తెలిసీ తప్పు చేస్తాడు. కానీ అతను చేసిన తప్పు జీవితాంతం వెంటాడుతూనే ఉంటుంది.

ది ఇంపోస్టార్‌లోని ఓ సన్నివేశం

చివరికి చేసిన తప్పును సరిదిద్దుకునే లోపే అతని జీవితంలో అనేక మార్పులు చోటు చేసుకుని జీవితం అంధకారమౌతుంది. మరో రెండు రోజుల పాటు జరిగే ఈ నాటక పోటీలు అనంతరం 31న బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

కలెక్టర్ రంజిత్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

దశాబ్దాల తరబడి అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ పి రంజిత్ బాషాకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) నాయకులు వినతిపత్రం అందించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని స్పందనలో జర్నలిస్టు నాయకులు కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని కోరారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దుండగులు చేసే దాడుల నివారణకు హైపవర్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గృహ వసతి, పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మిక బీమా వర్తింప చేయాలని కోరారు. మీడియా కమిషన్ ఏర్పాటు, ఆరోగ్య బీమా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయప్రకాష్, షేక్ మహబూబ్ సుభాని, వై శ్రీనివాసరావు, మహమ్మద్ ఖాజా పాల్గొన్నారు.

చీరాల: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సరోజిని, తహాశీల్దారు ప్రభాకర్‌రావుకు జర్నలిస్టులు వినతిపత్రాన్ని అందజేశారు.

ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ప్రారంభించిన కౌన్సిలర్ లక్ష్మి

ప్రజాశక్తి-చీరాల

సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ సూరగాని లక్ష్మి

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ సెంటర్ పరిశుభ్రతకు స్వచ్ఛతకు మరో పేరు అని 5వ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి అన్నారు. పట్టణంలోని పేరాల 5వ వార్డులోని సచివాలయంలో ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్తను మున్సిపల్ సిబ్బందికి అందజేసే పద్ధతిలో అనేక మార్పులు తీసుకువచ్చి వాటిని వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందించే దిశగా తీసుకువచ్చిన కార్యక్రమమే త్రిబుల్ ఆర్ సెంటర్ ఉద్దేశమని ఆమె అన్నారు. చెత్త సేకరణలో నూతన విధానాన్ని తీసుకొని దానిని రీసైకిలింగ్ ద్వారా వేరుచేసి దానిని తిరిగి ఉపయోగించిన విధానంలోకి తీసుకురావడం జరుగుతుంది అన్నారు. త్రిబుల్ ఆర్ సెంటర్ ద్వారా ప్రజలకు మరింత అవగాహన కలిగి ఉండి మున్సిపల్ కార్మికులకు చెత్తను అందించే క్రమంలో ఉత్తమ గృహిణులను ఎంపిక చేసి వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామని తెలిపారు. కాబట్టి గృహిణులు త్రిబుల్ ఆర్ సెంటర్ సూచనల ప్రకారం మున్సిపల్ కార్మికులకు సహకరించాలని ఆమె కోరారు. ఆమె వెంట సచివాలయ సిబ్బంది పలువురు వాలంటీర్లు ఉన్నారు.

పట్టపగలు చోరీ

- 25 సవర్ల బంగారం అపహరణ
- వివరాలు సేకరిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-చీరాల

పట్టణంలోని వైకుంతపురం బియ్యం వ్యాపారి ఇంట్లో సోమవారం పట్టపగలే చోరీ జరిగింది. దీనిపై ఒకటో పట్టణ స్టేషన్ బాధితుడు ఫిర్యాదు చేశాడు. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని వైకుంతపురం వెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో పి హరిబాబు బియ్యం వాపారంతోపాటు క్యాటరింగ్ చేస్తుంటాడు. ఉదయం పట్టణంలోని ఒక వ్యక్తికి బియ్యాన్ని ఇచ్చేందుకు ఇంటి ప్రధాన తలుపులు వేయకుండా బియ్యాన్ని తీసుకుని వెళ్లాడు. ఈ విషయాన్ని గమనించిన గుర్తుతెలియని దుండగుడు ఇంట్లోకి ప్రవేశించి బీరువా తలుపులు తీసి అందులో ఉన్న 20 సవర్ల బంగారంతోపాటు రూ.6 వేల నగదును చోరీచేసి పరారయ్యాడు. అనంతరం కొద్దిసేపటి తరువాత ఇంటికి వచ్చి పరిశీలించి చోరీ జరిగిందని తెలుసుకున్న హరిబాబు ఒకటో పట్టణ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

అంతర్ జిల్లా మోసగాడు అరెస్ట్

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్: జె పంగులూరు మండలం జాగర్లమూడివారిపాలెం గ్రామానికి చెందిన అంతర్‌జిల్లా మోసగాడు ఊదరగుడి అశోక్‌ను ఇంకొల్లు పోలసులు అరెస్టు చేశారు. వివరాలను ఇంకొల్లు సిఐ వి సూర్యనారాయణ వివరించారు. నిందితుడి నుంచి 72,000 రూపాయల విలువైన బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఇతడు 10 కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. నిందితుడు బంగారు దుకాణాల వద్దకు వెళ్లి తనకు బంగారు వస్తువులు కావాలని నమ్మకంగా యజమానితో మాట్లాడతాడు. విలువైన ఆభరణాలు తీసుకొని డబ్బు ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేశానని చెబుతాడు. మీకు కాసేపట్లో అమౌంట్ మీ అకౌంట్‌లో పడుతుందని చెబుతాడు. ఫేక్ మెసేజ్‌లు చూపించి నమ్మిస్తాడు. ఏదైనా అనుమానం ఉంటే ఫోన్ చేయండి అని నమ్మబలికి ఆభరణాలతో ఉడాయిస్తుంటాడు. ఇంకొల్లులోని ఆకుల భుజంగరావు దుకాణంలో కూడా ఇలాగే చేస్తే ఇంకొల్లు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు ప్రారంభించిన ఇంకొల్లు ఎస్ఐ షేక్ నాయబ్ రసూల్ వలపన్ని నిందితుడు అశోక్‌ను ఇంకొల్లు బస్టాండ్‌లో పట్టుకున్నారు. కేసును ఛేదించిన సిఐ వి సూర్య నారాయణరావు, ఎస్ఐ నాయబ్ రసూల్‌ను ఎస్‌పి వకుల్ జిందాల్ అభినందించారు.

యువకుడిని కాపాడిన మెరైన్ పోలీసులు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

నీట మునిగి ఉన్న యువకుడ్ని కాపాడిన సంఘటన సోమవారం బాపట్ల సూర్యలంక తీరంలో జరిగింది. సీఐ సుబ్బారావు సంఘటన వివరాలను విలేకరులకు తెలిపారు. తాడేపల్లి మండలం గుండిమెడ గ్రామానికి చెందిన జెట్టి మహేష్ అనే యువకుడు బంధువులతో కలిసి సముద్ర స్నానాలకు వచ్చాడు. సందర్భంగా అలల ఉధృతి ఎక్కువగా ఉండటంతో నీట మునిగాడు. అది గమనించిన మెరైన్ హొంగార్డు నాయుడు శ్రీనివాసరావు, కానిస్టేబుల్ నాగరాజు సముద్రంలోకి వెళ్లి మునిగిపోతున్న యువకుడ్ని కాపాడారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ అలలు ఉధృతంగా ఎగసిపడుతున్నాయని, సముద్రంలో స్నానమాచరించేందుకు వచ్చే పర్యాటకులు ఎక్కువ లోతుకు వెళ్లకుండా ఒడ్డున ఉండి స్నానాలు చేయాలని సూచించారు. తమ సిబ్బందితోపాటు పోలీస్, పంచాయతీ సిబ్బంది నిత్యం సముద్ర స్నానాలు చేసే వారిని గమనిస్తూ ఉంటామన్నారు. ఎక్కువ లోతుకు వెళ్లే వారిని హెచ్చరించి బయటకు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. పంచాయతీ కార్యదర్శి జేఆర్‌డి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గజ ఈతగాళ్లు నాటుపడవల్లో సముద్రంలో గస్తీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే యాత్రికుల కోసం మెరుగైన సేవలు పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. తాగునీరు అందుబాటులో ఉంచామన్నారు. మరుగుదొడ్లు, పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నామని తెలిపారు.

నాపై హత్యాయత్నాన్ని పునర్విచారించాలి: నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-వేటపాలెం: హత్యాయత్నం కేసును పునర్విచారణ చేయాలంటూ బాధితుడు నాయుడు నాగార్జునరెడ్డి సోమవారం కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. బాధితుడి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. 23.09.2019న జరిగిన హత్యాప్రయత్నం ఘటనపై చిన్నగంజాం పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన ఎఫ్ఐఆర్ నెం.133/2019 కేసులో నిందితులతో కుమ్మక్కయ్యి కుట్రపూరితంగా వ్యవహరించిన విచారణాధికారులైన సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రాజోలు రాంబాబు, టి అశోకవర్ధన్‌రెడ్డి, ఎం రాజేష్‌లపై సెక్షన్ 120(బి) ఐపిసి, సెక్షన్ 201 ఐపిసి ప్రకారం కేసు నమోదు చేసి తనపై జరిగిన హత్యాయత్నం కేసు పునర్విచారణకు తగు చర్యలు తీసుకోవాలని సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసి స్పందనలో జర్నలిస్ట్ ఎన్ నాగార్జునరెడ్డి ఫిర్యాదు చేశారు. 23.09.2019న బాపట్ల జిల్లా చిన్నగంజాం వద్ద తన మీద జరిగిన హత్యాప్రయత్నం ఘటనపై నమోదు అయిన ఎఫ్ఐఆర్ నెంబర్ 133/2019 కేసుకు సంబంధించి 3 సంవత్సరాల 8 నెలలు గడచినా ఈరోజు వరకు చార్జ్‌షీట్ దాఖలుపరచలేదన్నారు. ఈ కేసులో విచారణాధికారులైన సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రాజుపాలెం రాంబాబు, టి అశోకవర్ధన్‌రెడ్డి, ఎం రాజేష్‌లు ప్రధాన కుట్రదారు ఆమంచి కృష్ణ మోహన్‌తో కుమ్మక్కయ్యి సాక్ష్యాలను నిర్వీర్యం చేసి నేరస్తులను కాపాడటమే లక్ష్యంగా పనిచేశారని బాధితుడు నాగార్జునరెడ్డి ఆరోపించారు. ఈ విషయమై సదరు అధికారులపై కుట్ర, సాక్ష్యాలను తారుమారు చేసినందుకు సెక్షన్ 120(బి) ఐపిసి, సెక్షన్ 201 ఐపిసి ప్రకారం కేసు నమోదు చేసి తనపై జరిగిన హత్యాయత్నం కేసు పునర్విచారణకు తగు చర్యలు తీసుకోవాలని నాగార్జునరెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు.

న్యాయవాది గుమస్తా కన్నుమూత

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణంలోని ప్రముఖ న్యాయవాది గుమస్తా పసుమర్తి వందన కుమార్ సోమవారం అనారోగ్యంతో కన్నుమూశారు. అద్దంకి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల సంఘం తరపున రూ.26,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మురకొండ చంద్రశేఖర్ అందజేశారు. న్యాయవాది గుమస్తా వందనకుమార్‌కు నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎం సుభాష్‌బాబు, పి ఉదయభాస్కర్, గృహలక్ష్మి, ఆర్ రత్తయ్య, జి గోపాల్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ పెట్రోల్ బంకు ఎదురుగా వృద్ధులని సోమవారం రాత్రి ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో రుద్దుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక పోలీసుల కథనం ప్రకారం మంకినవారి మాలపల్లెకు చెందిన సూదుగుంట్ల మత్తయ్య(75) ఏపీఎస్ఆర్టీసీ పెట్రోల్ బంకు ఎదురు ఉండగా నడుచుకుంటూ వేటపాలెం సెంటర్ వైపు వస్తున్నాడు. అదే సందర్భంలో ద్విచక్ర వాహనం మత్తయ్యను వెనుక నుంచి ఢీకొంది. దీంతో మత్తయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్ఐ జై సురేష్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. మత్తయ్య మృతికి కారకుడు అయినా ద్విచక్ర వాహనదారున్ని అదుపులోకి తీసుకున్నట్లు ఈ సందర్భంగా ఎస్ఐ జి సురేష్ విలేకరులకు తెలిపారు.

3న విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-పర్చూరు: పర్చూరు వై జంక్షన్‌లో జూన్ 3వ తేదీన 95 అడుగుల భారీ అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ జరుగుతుందని కమిటీ అధ్యక్షులు కోట హరిబాబు తెలిపారు. సోమవారం కమిటీ సభ్యులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ నూతలపాడుకు చెందిన ఎన్నారై చిమటా శ్రీనివాసరావు, మాధవి దంపతులు విగ్రహానికి రూ.1.15 కోట్లు విరాళం అందించారన్నారు. ప్రతిష్ఠ కార్యక్రమానికి, ఆవిష్కరణకు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజియర్ స్వామి ఆశీస్సులతో త్రిదండి దేవనాథ్ జియర్ స్వామిలు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమానికి భక్తులంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు. 31వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు గ్రామోత్సవం జరుగుతుందన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు రంగిశెట్టి ఆంజనేయులు, కఠారి సురేంద్రబాబు, గడ్డిపాటి శ్రీనివాసరావు, తులసి శివనాగేశ్వరరావు, గాజుల రమేష్, ఎం కోటేశ్వరరావు, కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-చీరాల

మండుతున్న ఎండల్లో ప్రజలకు చల్లని మజ్జిగ పాకెట్లను స్థానిక గడియార స్తంభం సెంటర్లో బాటసారులకు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని దళిత బహుజన పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. ప్రజలందరూ కూడా ఈ ఎండాకాలంలో బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుని రావాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గడియారస్తంభం సెంటర్లో ప్రజలకు మజ్జిగ పాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నాడు నేడు పాఠశాలల అభివృద్ధి పనులు జూన్ 12వ తేదీలోగా అధికారులు పూర్తి చేయాలని కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. నాడు నేడు పాఠశాలల అభివృద్ధి పనులపై పిఆర్ ఇంజినీర్లు, ఎంఈఓలు, డిఆర్‌డిఏ ఏపీఎంలతో సోమవారం స్థానిక స్పందన సమావేశం మందిరంలో ఆయన సమీక్ష నిర్వహించారు. విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి పాఠశాలలు సుందరంగా తీర్చి దిద్దాలని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ప్రాధాన్యత అంశాలను పరిగణనలోకి తీసుకొని నిర్మాణ పనులు చేపట్టామన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యతను ప్రామాణికంగా తీసుకోవా లని ఆదేశించారు. బాపట్ల జిల్లాలోని 543 పాఠశాలలలో నాడు-నేడు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. జిల్లాకు రూ.190 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం జరిగిన పనులకు రూ.69.40 కోట్లు నిధులను బిల్లుల కింద చెల్లించామన్నారు. నాడు-నేడు పనులకు నిధుల కొరత లేదని ఆయన స్పష్టం చేశారు. 225 అదనపు తరగతి గదులు, 78 పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణాలను తదుపరి దశలో చేపట్టాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం సూచించిన మేరకు ప్రాధాన్యత క్రమంలో 474 పాఠశాలలో 10 రకాల పనులు ముగించాలన్నారు. మరుగుదొడ్లు, తాగునీరు, బ్లాక్ బోర్డు, వంట గదులు వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా మండల విద్యాశాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి పనులను పర్యవేక్షించాలన్నారు. పాఠశాలల అభివృద్ధి పనులు పురోగతిలో ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రంజిత్ బాషా చెప్పారు. రేపల్లె, మార్టూరు, కొరిశపాడు, బల్లికురవ, అద్దంకి, బాపట్ల మండలాలలో పనులు కొంత జాప్యం ఉందని పురోగతి సాధనకు కృషి చేయాలన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లు ఇప్పటికే 90 శాతం జిల్లాకు అందాయన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు చేరగానే వాటిని పంపిణీ చేయాలన్నారు. గ్రీన్ బోర్డులు అవసరం లేని పాఠశాలల నుంచి అవసరం ఉన్న పాఠశాలలకు తరలించాలన్నారు. 1.20 లక్షల మంది విద్యార్థులకు బూట్లు అవసరం కాగా ఇప్పటివరకు 1.6 లక్షల మంది విద్యార్థులకు బూట్లు వచ్చాయన్నారు. విద్యాశాఖలోని అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ మార్గ నిర్దేశం చేశారు. నిధుల వినియోగంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. జూన్ 10వ తేదీ నాటికి కోడిగుడ్లు, చిక్కీలు పాఠశాలలకు అందేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా విద్యా శాఖాధి కారి పీవీ రామారావు, డిఆర్డిఏ పిడి అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా, వేదికపై అధికారులు

పార్కు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం

చిల్డ్రన్స్ పార్క్ నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వేటపాలెం

మండలం పరిధిలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో టిటిడి కల్యాణ మండపం రోడ్డు కుందేరు దగ్గర చిల్డ్రన్స్ పార్క్‌గా ఏర్పాటు చేస్తున్న అభివృద్ధి పనులను చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి పరిశీలించారు. డిఎస్‌పి ఆఫీస్ రోడ్డు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా అందంగా అలంకరించేందుకు చెట్లు నాటుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా ప్రభుత్వ నర్సరీకి వెళ్లి పరిశీలించారు. ఆయన వెంట శర్మ, బుర్ల సాంబశివరావు, పంచాయతీరాజ్ డిఈ శేషయ్య, ఎలక్ట్రికల్ డిఈ సూర్య ప్రకాష్‌రావు, సెక్రెటరీలు తదితర అధికారులు ఉన్నారు.

చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెం గ్రామ సమీపంలో ఉన్న, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహం ఆవరణలో సోమవారం తెలుగుదేశం పార్టీ మహానాడు మీటింగ్‌హాలులో విడుదల చేసిన మేనిఫెస్టో ఆవిష్కరణలో, మహిళలకు పెద్దఎత్తున పథకాలు కేటాయించినందుకుగాను, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి మండల తెలుగు మహిళా సంఘం అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ ఆధ్వర్యంలో మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గోవిందమ్మ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు మహిళలకు మేనిఫెస్టోలో పెద్దఎత్తున పథకాలు ప్రకటించినందున, రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగు మహిళ కార్యనిర్వహక కార్యదర్శి నాగబోతు సుజాత, మండల మహిళా నాయకులు పాల్గొన్నారు.

మ్యాపును పరిశీలిస్తున్న ఆర్డీవో సరోజినీదేవి, పక్కన ఐఓఎస్ ముసలయ్య, మండల తహశీల్దారు గరిక మహేశ్వరి

ప్రభుత్వ స్థలం పరిశీలన

ప్రజాశక్తి-వేటపాలెం : మండల పరిధిలోని పుల్లరిపాలెం పంచాయతీ రామచంద్రాపురంలో స్థానిక సముద్ర కరాకు దగ్గరగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని చీరల ఆర్డీవో సరోజినీదేవిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. పుల్లరి పాలెం రెవెన్యూ విలేజ్ సర్వేనెంబర్ 230/1లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆర్డీవో సరోజినీదేవిరెడ్డి పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి విజ్ఞప్తి మేరకు ఈ పరిశీలన జరిగినట్లు తెలిసింది. ఈ స్థలంలో హైకోర్టు జడ్జి గెస్ట్ హౌస్ నిర్మాణ కార్యక్రమం జరగనున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం. ఈ పరిశీలనలో ఐఓఎస్ సర్వేయర్ ముసలయ్య, వేటపాలెం మండల ఇన్‌ఛార్జి తహశీల్దారు గరిక మహేశ్వరి, అక్కయ్యపాలెం సచివాలయం సర్వేయరు రవిచంద్ర, వీఆర్వో కృష్ణవేణి పాల్గొన్నారు.

స్పందన అర్జీలు పరిష్కరించాలి: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందన అర్జీలు పునరావృతం కాకుండా సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను కూలంకషంగా విని, వారి అర్జీలను పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్పందన కార్యక్రమానికి అందే అర్జీలు నిర్ణీత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించాలన్నారు. వరకట్నం వేధింపులు, కుటుంబ సమస్యలు, భూవివాదాలు, ఆర్థికపరమైన లావాదేవీల సమస్యలు, ఇతర సమస్యలతో మొత్తం 51 మంది అర్జీదారులు స్పందన ద్వారా వారి సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి మహేష్, స్పందన సెల్ ఇన్‌స్పెక్టర్ వి మాలకొండయ్య పాల్గొన్నారు.

'స్పందన' నిర్వహిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

మహిళల కోసం మహోన్నత పథకాలు

ప్రజాశక్తి-రేపల్లె

మహిళాభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ పథకాలు ప్రకటించిందని టిడిపి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు పొన్నూరు గౌరీ రామకుమారి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహానాడు వేదికగా మహిళల కోసం చంద్రబాబు ప్రకటించిన వరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఆడబిడ్డ నిధి ద్వారా 18 ఏళ్ళు నిండి 59 సంవత్సరాల లోపు మహిళలందరికీ నెలకు రూ.1500, తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి మహిళకు ఏటా రూ.15 వేలు ఇవ్వటం శుభసూచకం అని అన్నారు. జిల్లా పరిధిలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచిత బస్ ప్రయాణంతో పాటు పెరిగిన గ్యాస్ ధరలను దృష్టిలో పెట్టుకొని దీపం పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీమతి దున్నా జయప్రద మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాతే మహిళలకు సమాజంలో గుర్తింపు వచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ పాలనలో మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత టీడీపీదే అన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళ సాధికారత లభించిందని కొనియాడారు. మహిళల కోసం రూపొందించిన ఈ పథకాలపై విస్తృత ప్రచారం చేయడం కోసం త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళిక సిద్ధం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మోర్ల అరుణకుమారి, కె నాగశ్రీ, కొలుసు ప్రశాంతి, బడుగు అంకనాగదేవి, తాడిపర్తి మల్లిఖార్జున రావు, వెనిగళ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పొన్నూరు గౌరీ రామకుమారి

ఎండలకు వాహన చోదకులు భద్రం

ప్రజాశక్తి-బాపట్ల

వాతావరణంలో చోటుచేసుకున్న అధిక ఉష్ణోగ్రతలకు వాహన చోదకులు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని రవాణా పోలీస్ శాఖ వాహనదారులకు సూచించారు. రెండు రోజుల పాటు మిషన్ లైఫ్ అనే కార్యక్రమాన్ని బాపట్ల పట్టణం అంబేద్కర్ సర్కిల్లో రవాణా పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శనివారం బాపట్ల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్న కుమారి మాట్లాడుతూ వాహన చోదకులకు ట్రాఫిక్ నియంత్రణ, సిగ్నల్ ప్రదేశాల వద్ద తమ వాహనాలను ఆపినప్పుడు తమ వాహన ఇంజన్ ఆపకుండా రన్నింగ్‌లో ఉంచటంవల్ల పెట్రోల్ ఖర్చవుతుంది. దీంతో ఆర్థిక భారం పెరుగు తుంది. అదిగాక ఆయా వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్ల వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకుని ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఓజోన్ పొర దెబ్బతింటూ అధిక ఉష్ణోగ్రతలు వెలువడటం వల్ల ప్రకృతికి విపత్తులు ఎదురవుతున్నాయి. వాహనాలను సిగ్నల్ వద్ద ఆపినప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఇంజిన్ ఆపి ఉంచాలని ఆమె అన్నారు. రోడ్డుమీద వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడి జీవితం పాడు చేసుకోవద్దని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం ప్రమాదకరమని ఆమె వివరించారు. కార్యక్రమంలో బాపట్ల మోటార్ వాహన తనిఖీ సిబ్బంది, పట్టణ ట్రాఫిక్ పోలీస్ పాల్గొన్నారు.

మిషన్ లైఫ్ కార్యక్రమంలో రవాణా పోలీసు సిబ్బంది

సిఆర్‌డిఏ పరిధిలో పేదలకు

ఇళ్ల స్థలాల పంపిణీ చరిత్రలో నిలుస్తుంది: కోన

ప్రజాశక్తి-బాపట్ల: సిఆర్‌డిఏ పరిధిలో ఇళ్ల స్థలాల పంపిణీ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. అమరావతి సిఆర్డిఏ పరిధిలో వేలమందికి ముఖ్యమంత్రి ఇళ్ల పట్టాలు ఇచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బాపట్ల పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ అమరావతి సిఆర్‌డిఏ పరిధిలో పేదలు నివసించకూడదనే ఆలోచన విధానంతో చంద్రబాబు అనేక కుళ్లు కుతంత్రాలతో కూడిన పాలన చేసి ఏ ఒక్క పేదవాడికి కూడా సెంటు నివేశన స్థలం ఇవ్వకుండా పేదలను ఇబ్బందులు గురి చేశారన్నారు. చారిత్రాత్మకమైన ప్రదేశాలలో సిఆర్డిఏ పరిధిలో పేదలు గృహాలు కట్టుకొని నివసించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 50 వేల 793 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి పేద ప్రజల కలను సాకారం చేశారన్నారు. పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేదలను ఆర్థిక వంతులుగా తీర్చిదిద్దుతుంటే ఓర్చుకోలేని చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎక్కడా కూడా రూపాయి అవినీతి లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరుతున్నాయని ప్రభుత్వంకు పెరుగుతున్న ఆదరణను చూడలేక ప్రభుత్వంపై చంద్రబాబు విషం కక్కుతున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే చంద్రబాబుకు తగిన గుణపాఠం నేర్పిస్తారని అన్నారు.

బాపట్లలో ఎమ్మెల్యే కోన ర్యాలీ

నిస్వార్థ ప్రజానాయకుడు సుందరయ్య

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-కొండపి

పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శమని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని మిట్టపాలెంలో సుందరయ్య 38 వ వర్థంతి సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ యావదాస్తిని , జీవిత సర్వస్వాన్ని ప్రజల కోసం అంకితం చేసిన సుందరయ్య లాంటి మహోన్నత నేతలను స్మరించుకోవటం ఎంతో అవసరన్నారు. ఒకసారి ప్రజాప్రతినిధిగా గెలిస్తే తరతరాలకు అవసరమైన ఆస్తులను సంపాదించుకుంటున్న నేతలను నేడు చూస్తున్నామని తెలిపారు. తనకు బిడ్డలు ఉంటే వారికోసం సమయాన్ని కేటాయించాల్సి వస్తుందని , ఆస్తిని కూడ పెట్టాల్సి వస్తుందని బిడ్డల్నే వద్దనుకున్న నిస్వార్థజీవి

మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

సుందరయ్య అని అన్నారు. పార్లమెంట్‌లో మొదటి ప్రతిపక్ష నేతగా, ఆంధ్రప్రదేశ్ అస్లెంబీలో ఎంతో విలువలతో కూడిన రాజకీయాలు సుందరయ్య నడిపారని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తమది ప్రపంచంలోనే అత్యంత గొప్ప ప్రజాస్వామ్యం పాలన అని చెబుతూ నియంతృత్వ పాలన సాగిస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రకృతి వనరులు కార్పోరేట్లకు కట్టబెట్టడం , ప్రజాస్వామిక హక్కులను హరించడం, మతసామరస్యానికి భంగం కలిగిస్తూ ఉన్నాదాన్ని రెచ్చగొట్టడం లాంటి చర్యలతో మోడీ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తున్నదని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కెజి. మస్తాన్ మాట్లాడుతూ స్వాతంత్రం రాక పూర్వమే దేశంలో ఉన్న ప్రకృతి వనరులు ప్రజల పరం కావాలని, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధికి ఉన్న అవకాశాలను వివరిస్తూ సుందరయ్య రాసిన గ్రంథాలు నేటికీ అనుసరనీయమన్నారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి సీనియర్ నాయకులు గడ్డం పిచ్చయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్కెపోగు సుధాకర్, గడ్డం వందనం, గడ్డం సురేష్, అంకయ్య, ఎస్తేరమ్మ, ఆదాం పాల్గొన్నారు.

4న ఏరువాక పౌర్ణమి

జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

మాట్లాడుతున్న చుండూరి రంగరావు

ప్రకాశం జిల్లా అభివద్ధి వేదిక, రైతుసంఘాల ఆధ్వర్యంలో వచ్చేనెల 4న త్రోవగుంటలో నిర్వహిస్తున్న ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా అభివద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు కోరారు. మండల పరిధిలోని ఉప్పుగుండూరు ,అమ్మనబ్రోలు, చీర్వానుప్పలపాడు,పోతవరం తదితర గ్రామాల్లో రైతులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు తెలిపారు. రైతులు ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారానికి నాంది అవుతుందన్నారు వ్యవసాయరంగంలో తీసుకొచ్చిన నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఏడాది పాటు ఢిల్లీలో రైతులు చేసిన పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రైతులకు క్షమాపణ చెప్పి చట్టాలను వెనక్కి విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్వామినాధన్ కమీషన్ సిపార్సులను ప్రకారం పెట్టుబడికి 50 శాతం అదనంగా నిర్ణయించిన ధరలను అమలు చేయక పోవడం భీమా, ప్రకతి ఇన్‌పుట్ సబ్సిడీ రాక రైతులు ప్రతిఏటా రూ.60 వేల మేర నష్టపోతున్నట్లు తెలిపారు. పిఎం కిసాన్ పథకం ద్వారా రూ.6 వేలు ఇస్తూ రైతులను తాము ఉద్దరిస్తున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రగల్బాలు పలుకుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జె జయంతిబాబు, జి.బసవపున్నయ్య, టి. శ్రీకాంత్, రైతులు మక్కెన బాబూరావు, శవనం వసంతరావు, వెంకటరత్నం, శేషగిరి,పణేష్, జూపూడి బాబూరావు, బెల్లం బాబూరావు,ఎం. రాజా తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి-పెద్దారవీడు

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని గొబ్బూరు గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తొలుత వాలంటీర్లను సన్మానించారు. అనంతరం మంత్రి గడపగడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాచగొర్ల వెంకటసుశీల, పిచ్చయ్య యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పాలిరెడ్డి కష్ణారెడ్డి, ఎంపిపి బెజవాడ పెద్ద గురవయ్య, జడ్‌పిటిసి చలమారెడ్డి, సర్పంచి అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, ఎంపిటిసి గుండారెడ్డి యోగమ్మ, డివిజనల్ అభివద్ధి అధికారి సాయి కుమార్, డిప్యూటీ తహాశీల్దారు రాజేష్, ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఎఒ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

తహాశీల్దారుపై చర్యలు తీసుకోవాలని ..

ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అవినీతికి పాల్పడుతూ అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న దోర్నాల తహాశీల్దారును విధులనుంచి తొలగించి ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎపి రైతు సంఘం పశ్చిమ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి పశ్చిమ ప్రకాశం జిల్లా కార్యదర్శి గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రైతు గోనుగుంట్ల సుబ్రహ్మణ్యంకు సర్వే నెంబర్ 160లోని ఎ 4.23 సెంట్ల భూమిని 2008లో ఆన్‌లైన్‌లో నమోదు చేసి అప్పటి తహాశీల్దారు పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో రైతు సుబ్రహ్మణ్యం ఆ భూమిని స్థానిక యూనియన్ బ్యాంకులో తనఖా పెట్టి రూ.15 లక్షలు రుణం తీసుకున్నట్లు తెలిపారు. అయితే యూనియన్ బ్యాంకు అధికారులు సర్వే నెంబర్ 160లోని ఎ 4.23 సెంట్ల భూమిని తమ బ్యాంకు తనఖా పెట్టి రుణం తీసుకున్నారని ఆన్‌లైన్‌లో మార్పు చేయవద్దని

ఉప కలెక్టర్‌ఖు సమస్య గురించి వివరిస్తున్ననాయకులు

తహాశీల్దారుకు గత జనవరిలో నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రస్తుత తహాశీల్దారు భూమిపై సాగులో ఉన్న రైతుకు ఎలాంటి ఇవ్వకుండానే సబ్ కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయ పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న హరిబాబు ద్వారా ఆన్‌లైన్‌లో లక్ష్మీనారాయణ పేరుతో మార్చవచ్చుని లెటర్ తీసుకొని ఆన్‌లైన్ మార్పు చేసినట్లు తెలిపారు. అందులో కోసం గోనుగుంట్ల లక్ష్మీనారాయణ వద్ద నుంచి తహాశీల్దారు వద్ద నుంచి ఎనిమిది లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. అందులో కొంత నగదును సబ్ కార్యాలయంలోని కొందరు ఉద్యోగులకు ముట్టజెప్పినట్లు తెలిపారు. ఆన్‌లైన్ మార్పు గురించి గోనుగుంట్ల సుబ్రహ్మణ్యం కుమారుడు అరవింద్ స్నేహితుడు ఎం.తిరుపతిరెడ్డి ఫోన్ ద్వారా తహాశీల్దారును వివరణ కోరగా సబ్ కలెక్టర్ మార్పుచేయాలని చెప్పగా తాను మార్పు చేసినట్లు తెలిపాడని పేర్కొన్నారు. మార్కాపురం ఉప కలెక్టర్ జోక్యం చేసుకొని అక్రమ ఆన్‌లైన్ వ్యవహారంపై విచారణ జరిపించాలన్నారు. అవినీతికి పాల్పడిన తహాశీల్దారును విధుల నుంచి తొలగించి ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. అనంతరం ఉపకల్టెర్ సేతు మాధవన్‌కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు డి. తిరుపతిరెడ్డి, బొగ్గు రామిరెడ్డి, ఎం. శ్రీనివాసులు, ఓర్సు అడివయ్య,ఏరువ పాపిరెడ్డి, మాలపాటి పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రోఫీ అందుకుంటున్న విజేతలు

వాలీబాల్ విజేత గుంటూరు జట్టు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరులోని ప్రాథమిక పాఠశాలలో ఈనెల 27, 28 తేదీల్లో డాక్టర్ అంబేద్కర్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గుంటూరుకు చెందిన సిక్స్ బుల్లెట్స్ జట్టు ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచింది. ఊళ్ళపాలెం జట్టు ద్వితీయ స్థానం, కరవది జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. విజేతలకు ప్రథమ బహుమతి రూ.15,000 నగదును ఫేస్ బుక్ మెన్స్ వేర్ తుల్లిబిల్లి రామలింగం అందజేశారు. ద్వితీయ బహుమతి రూ.10,000 నగదును టంగుటూరులోని శ్రీ చైతన్య హై స్కూల్ యాజమాన్యం, తతీయ బహుమతిగా రూ.7,000 నగదును శింగరాయకొండ మండలం మూలగుంటపాడులోని అమత డిగ్రీ కళాశాల నిర్వాహకులు జాలిరెడ్డి, నాల్గవ బహుమతిగా రూ.5,000 వేల నగదును దాత అల్లు వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులు తుల్లిబిల్లి అశోక్ బాబు, సభ్యులు ఎం.కిరణ్, తుల్లిబిల్లి క్రాంతి, బక్కా సుదర్శన్, కె. రాజు, టి.త్రినాథ్, బొల్లా రాజేష్, కె.కిషోర్, బొల్లా రామకష్ణ, దామతోటి వంశీ పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

భాష్యం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -శింగరాయకొండ

రెండో జాతీయ కార్లింగ్ ఫ్లోర్ ఛాంపియన్ షిప్-2023 పోటీలు అరుణాచల్ ప్రదేశ్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో 9 రాష్ట్రాలకు చెందిన 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. శింగరాయకొండ భాష్యంకు స్కూల్ చెందిన విద్యార్థులు సబ్ జూనియర్ విభాగంలో ఎ. సాత్విక్, ఎస్‌కె. రెహాన్ రాజ్ , యోగేష్ బంగారు పతకాలు సాధించారు. కెవి.సాయి మోక్షిత్ సర్టిఫికెట్ అందుకున్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రేమ్‌ఖాన్ చేతుల విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. బహుమతులు అందుకున్న విద్యార్థులు భాష్యం పాఠశాల జడ్‌ఇఒ గణేష్ ,జడ్‌సిఒ సుశీల, ప్రిన్సిపల్ జై. కష్ణ , హెచ్‌ఎంస్వర్ణలత ,కోచ్ ఆనంద్ ,వరికూటి యనోస్ అభినందించారు.



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న బూచేపల్లి

నూతన దంపతులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-దర్శి

దర్శిలోని గాంధీనగర్‌కు చెందిన వైసిపి కార్యకర్త నాగార్జునరెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.3,05,347

సిఎస్.పురం : మండల పరిధిలోని శ్రీనారాయణస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.3,05,347 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నారాయణరెడ్డి సోమవారం తెలిపారు. టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.1,05,090, లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ.42,080, అన్నదానికి విరాళాలుగా రూ.77,945, ఆలయ మహాప్రాకార నిర్మాణానికి విరాళం ద్వారా రూ.80,232 కలిపి మొత్తం రూ.3,05,347 వచ్చినట్లు ఆయన తెలిపారు. అన్నదానం కోసం గుడిపాటి ఆషా, రూ.40వేలు, మహాప్రకార నిర్మాణం కోసం నెల్లూరు జిల్లా దగదర్తి మండలం తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఆదిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, అరుణ రూ.30వేలు, కాకులవారిపల్లి గ్రామానికి చెందిన గొడుగులూరి అంకయ్యచౌదరి, కుమారుడు విష్ణువర్ధన్ రూ.25,116లు, వాజయవాడకు చెందిన శ్రీలలా నారాయణరెడ్డి, జానకీ రూ.25,116 అందజేసినట్లు ఇఒ తెలిపారు..

54 పొగాకు బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి మండల పరిధిలోని చోడవరం, ముప్పవరం గ్రామాలకు చెందిన రైతులు 934 పొగాకు బేళ్లను అమ్మకాని తెచ్చారు. అందులో 880 పొగాకు బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 54 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.201, అత్యల్ప ధర రూ.153, సరాసరి ధర రూ. 199.71పైసలు పలికినట్లు వేలం నిర్వహణాదికారి ఎస్.రామారావు తెలిపారు.

విద్యార్థులకు కథల పోటీలు

కొండపి : కొండపి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని గ్రంథపాలకుడు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తక పఠనం, కథలు చెప్పటం, ఆటలపోటీలు నిర్వహించారు. విజేతలకు బహు మతులు అందజేశారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ గురించి డిబేట్ నిర్వహించారు.

350 మందికి వైద్యపరీక్షలు

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని మాచవరం గ్రామంలో సర్పంచి ఇనగంటి సీతారావమ్మ రమణారెడ్డి సహకారంతో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామాంజనేయులు ,డాక్టర్ సునీల్, డాక్టర్ రాణి ఆధ్వర్యంలో 350 మందికి ఇసిజి, బిపి షుగర్ ,కంటి పరీక్షలు నిర్వహించిన ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

సంతనూతలపాడు రూరల్ : మండల పరిధిలోని కామేపల్లివారి పాలెంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఏపీడి వెంకటస్వామి సోమవారం పరిశీలించారు. అనంతరం చిలకపాడు గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ రోజు వారీ కూలి రూ. 271 తగ్గకుండా పనులు చేయాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ వాసంతి, టిఎ రామకష్ణ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.50వేల ఆర్థికసాయం అందజేత

మద్దిపాడు : శివం ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎస్ఐ బి. శ్రీకాంత్ తెలిపారు. మండల పరిధిలోని కొలచనకోట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు చిన్నారులకు శివమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.50,000 నగదును ఎస్ఐ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. కొలచనకోట బీసీ కాలనీకి చెందిన రావులపల్లి నరేంద్ర (16) రావులపల్లి రాధికా రాణి (13) అనే చిన్నారులు మతిస్థిమితం కోల్పోయి ఫిట్స్‌తో బాధపడుతున్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న శివం ఫౌండేషన్ ఫౌండర్ గొల్లపూడి శ్రీహరి ,ప్రతినిధి చెరుకూరు రమేష్ బాబు ఆ చిన్నారుల పోషణ, వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 50 వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంఫౌండేషన్ ప్రతినిధులు బి.రామకష్ణ, తిరుమల, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలాన్ని కాపాడాలని ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్



ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్ననాయకులు

మార్కాపురం పట్టణ పరిధిలోని సర్వే నంబర్ 494/బి4 లోని మున్సిపల్ స్థలాలని కాపాడాలని, అందులో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని కోరుతూ ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మార్కాపురం పట్టణ కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ ది మార్కాపురం క్రిస్టియన్ వెల్ఫేర్ హౌసింగ్ సొసైటీ పేరిట 10 సెంట్ల స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం మున్సిపాలిటీ కేటాయించినట్లు తెలిపారు. ఆ స్థలంలోఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి, అధికార పార్టీ నాయకుల అండదండతో మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఫోర్జరీ పత్రాలు సష్టించి అక్రమ కట్టడాలు చేపట్టినట్లు తెలిపారు. అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని కోరుతూ గతంలో మున్సిపల్ కమిషనర్‌కు అనేక సార్లు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. అయినప్పటికీ మున్సిపల్ కమిషనర్ స్పందించలేదన్నారు. ఆక్రమణదారులతో లాలూచీ పడినట్లు తెలిపారు. కోట్లాది రూపాయల విలువైన మున్సిపల్ స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమించుకొని యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతూన్న అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కాపురం ఉప కలెక్టర్ సేతు మాధన్ జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి ఆక్రమార్కులు కొమ్ము కాస్తున్న మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతంర ఉప కలెక్టర్ సేతు మాధవన్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఉప కలెక్టర్ సేతు మాధవన్ అక్కడే ఉన్న మున్సిపల్ అధికారులను పిలిపించి అక్రమ నిర్మాణాలు చేపడితే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మున్సిపల్ స్థలాలను కాపాడే బాధ్యత మీ పై లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నోటీసులు జారీ చేయాలని అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డికెఎం.రఫీ, సిపిఎం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జవ్వాజి రాజు, సిపిఎం నాయకులు పి.రూబెన్, ఏనుగుల సురేష్ కుమార్, పి.లోకేష్, కొండేటి నగేష్ ,షేక్ నన్నేసా, ఏనుగుల రవికుమార్, జె.నాగరాజు, జి.కొండయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో బైకు ర్యాలీ

ప్రజాశక్తి- జరుగుమల్లి


వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి పేదలకు ఇచ్చిన నివాస స్థలాలను, మాజీ ముఖ్య మంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు శ్మశాన వాటికలతో పోల్చి అవమానించినందుకు నిరసనగా వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం బైకు ర్యాలీ నిర్వహించారు. వావిలేటిపాడు అడ్డరోడ్డు వద్ద నుంచి జరుగుమల్లి లోని ఉళ్ళేరమ్మ సెంటర్ వరకూ ఈ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ఉన్న దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు దుంపా అనిల్ కుమార్‌రెడ్డి, సర్పంచి పున్నారావు, చెంచిరెడ్డి, నల్లూరి సురేంద్ర, బద్దిపూడి సురేష్, బద్రి, రూబెన్ పాల్గొన్నారు.

పాండన్న స్తూపం ఆవిష్కరణ

ప్రజాశక్తి సింగరాయకొండ

స్తూపావిష్కరణలో నాయకులు

శ్రీకాకుళం సాయిధ పోరాటయోధుడు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పాండన్న స్తూపాన్ని శింగరాయకొండలో సోమవారం రాత్రి ఆవిష్కరించారు. తొలుత డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి బర్రెల సంత వద్ద నిర్మించిన పాండన్న స్తూపం వరకూ ర్యాలీగా వచ్చారు. అనంతరం అక్కడ జెండా, స్తూపాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ఎ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిఎస్.సాగర్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టి పాటీ వెంకటేశ్వర్లు , కె.నాంచార్లు, బాబూరావు పద్మ ,ఆర్. మోహన్ , కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులకు గురైన పైపులైన్ తాగునీటికి ఇక్కట్లు

ప్రజాశక్తి-పిసిపల్లి

విద్యుత్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో సాగర్ నీటి సరఫరాకు ఆటంకం కలుగుతోంది. దీంతో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు. ఈనెల 8 నుంచి పిసిపల్లి గ్రామానికి సాగర్ నీరు సరఫరా కావడం లేదు. మారేళ్ల వద్ద వారం రోజుల క్రితం విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం గుంతలు తీశారు. దీంతో పైపులైన్ పగిలిపోయింది. పైపులు పలు చోట్ల పగిలిపోయినప్పటికీ కాంట్రాక్టర్ మాత్రం రెండు చోట్ల మాత్రమే పగిలిపోయాయని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు తెలిపారు. వారు రెండు చోట్ల పైపులైన్‌కు మరమ్మతులు చేసి ఆదివారం అర్ధరాత్రి నీరు విడుదల చేశారు. దీంతో చోట్ల పైపులైన్లు పగిలిపోయి ఉండటంలో నీరు వృథా పోయింది. ప్రలజకు తాగునీటి ఇక్కట్లు తప్ప లేదు. ఇప్పటికీ అధికారులు స్పందించి పైపులైన్‌ను మరమ్మతులు చేపట్టి తాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

వైసిపి నాయకులపై పోలీసులకు ఫిర్యాదు

కంభం రూరల్ : కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్‌లో వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై జనసేన పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలను కించపరిచేలా వైసిపి నాయకులు వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను కించపరుస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తక్షణమే డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసు స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల పోటీలు

సిఎస్.పురం : మండల పరిధిలోని అయ్యలురివారిపల్లి గ్రామంలో పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా సోమవారం నిర్వహించిన ఎడ్ల పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీల్లో మొత్తం ఏడు జతలు ఎడ్లు పాల్గొన్నాయి. పోటీలను మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు గ్రామానికి చెందిన ముత్యాల రమణారెడ్డి, రమణమ్మ దంపతులు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి- జరుగుమల్లి

బాల్య వివాహాలు చట్టరీతా నేరమని సమగ్ర శిశు సేవా పథకం అధికారి మల్లేశ్వరి తెలిపారు. జరుగుమల్లిలోని ఇందిరాక్రాంతి పథం కార్యాలయంలో బాల్య వివాహాల నియంత్రణపై చైతన్య కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ పి.రామకృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాల వద్ద కలిగే అనర్థాల గురించి వివరించారు. కమిటీ సభ్యులు బాలవిహాల జరగకుండా క్షేత్రస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి సెక్టార్ అంగన్‌వాడీ సూపర్ వైజరు జి.రమ, కామేపల్లి సెక్టారు సూపరువైజర్ విజయ, రన్యా సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, సూపరువైజర్లు విజయలక్ష్మి, రమాదేవి పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

మోసపూరిత టోల్‌ఫ్రీ నంబర్లతో జరిగే కస్టమర్ సపోర్ట్ స్కాంల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి మల్లికగర్గ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌నెట్ అందుబాటులోకి రావడంతో ఏ సమాచారం కావాలన్నా గూగుల్ సెర్చ్ సాధారణమైందన్నారు. వివిధ సంస్థలు అసుపత్రులు బ్యాంకులు, నర్సరీ సెంటర్ వివరాలకే కాకుండా వివిధ కస్టమర్ కేర్ నంబర్ల కోసం కూడా గూగుల్ లోనే వెతుకుతున్నట్లు తెలిపారు. అది ఆసరాగా తీసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ తరహ నేరం జరిగినట్లు గుర్తిస్తే వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలన్నారు.

స్పందనకు 83 అర్జీలు

స్పందన కార్యక్రమానికి 83 అర్జీలు వచ్చినట్లు ఎస్‌పి మల్లిక గర్గ్ తెలిపారు. తెలిపారు. ఆ అర్జీలను సంబంధిత పోలీస్ స్టేషన్ల పంపి వెంటనే పరిష్కరించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించినట్లు ఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి అడ్మిన్ కె.నాగేశ్వరరావు, ఎస్.వి.శ్రీధర్‌రావు(క్రైం), డిఎస్‌పిలు మరియదాసు, శ్రీనివాసరావు, సిఐ దుర్గారావు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు మల్లికార్జున మృతి

పిసిపల్లి : మండల పరిధిలోని తలకొండపాడు గ్రామానికి చెందిన టిడిపి మండల మాజీ అధ్యక్షుడు నెలకుర్తి మల్లికార్జున గుండెపోటుకు సోమవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ మల్లికార్జున మృతి పార్టీకి తీరనిలోటని తెలిపారు. మల్లికార్జునకు నివాళులర్పించిన వారిలో సర్పంచి మొప్పూరి తిరుపతమ్మ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గోగడ రత్నయ్య, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు కరణం తిరుపతిరావు, కరణం గంగయ్య, కశిరెడ్డి హనుమారెడ్డి, బోయపాటి సుబ్బారావు, మూలె సత్యంరెడ్డి ఉన్నారు.

రైతులను మోసం చేసిన

రైస్ మిల్లు యజమానిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-రేపల్లె

ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా 2018లో మోసం చేసిన రైస్ మిల్లర్‌పై చర్యలు తీసుకోవాలని, రైతులకు రావలసిన డబ్బులు వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో బాధిత రైతులు స్థానిక డీఎస్పీ మరియు ఆర్డీఓ కి రైస్ మిల్లర్ కస్తూరి రాధాకృష్ణమూర్తిపై చర్యలు తీసుకోవాలని, రైతులకి డబ్బులు చెల్లించాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రేపల్లె డిఎస్‌పి, ఆర్‌డిఒ ఆఫీసుల వద్ద రైతులు నిర్వహించిన ఆందోళనలో రైతుసంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ రైతుల దగ్గర 2018లో రైస్ మిల్లు నిర్వహించిన కస్తూరి రాధాకృష్ణమూర్తి ధాన్యం కొనుగోలు చేసి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ డబ్బులు ఇవ్వకుండా మోసం చేయటంతో రైతులు నాలుగు సంవత్సరాల కాలం నుంచి రైస్ మిల్లు యాజమాని మీద పోలీస్ వారికి, జిల్లా కలెక్టర్‌కు, ఇతర అధికారుల దృష్టికి పలు దఫాలు తీసుకువెళ్లినా రైస్ మిల్ యజమాని మీద ఒత్తిడి చేసి మోసపోయిన రైతులకు డబ్బులు జమ చేయకపోవటం అంటే ఉద్దేశపూర్వకంగా జాప్యం జరిగిందని విమర్శించారు. మోసపోయిన రైతులు అప్పులకు వడ్డీలు చెల్లించలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే రైస్ మిల్ యజమాని దర్జాగా తిరుగుతున్నాడని, వెంటనే జాయింట్ కలెక్టర్ స్థాయిలో ధాన్యం అమ్మినటువంటి రైతుల లిస్టు తయారుచేసి డబ్బులు జమ చేయించాలని, లేని పక్షంలో రైతుసంఘంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మద్దతుగా పాల్గొన్న సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యానికి 2019 నవంబర్‌లో లెక్క తేల్చగా సుమారు కోటి రూపాయలు వరకు తేలిందని, 2020 జనవరి నాటికి ప్రతి రూపాయి ఇస్తానని పోలీస్ స్టేషన్లో ఒప్పుకొని రైస్ మిల్లు యజమాని నేటికీ డబ్బులు చెల్లించకపోవడం వల్ల, చిన్న రైతులు, కౌలు రైతులు లక్షలాది రూపాయలు డబ్బులు రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కరోనా కాలంలో డబ్బులు లేక మోసపోయిన రైతుల్లో ఇద్దరు మానసిక ఆందోళనతో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. అయినప్పటికీ రైస్ మిల్ యజమాని డబ్బులు చెల్లించలేదని అన్నారు. రైతులకు డబ్బులు చెల్లించేవరకు రైతు, కౌలురైతు సంఘాలు నిర్వహించే ఆందోళనకు సిపిఎం పార్టీ మద్దతు ఉంటుందని అన్నారు. బాధిత రైతులు కే కోటేశ్వరరావు, టి నరసింహారావు, కే మహేష్, కె వాసు, ఆర్ వెంకటేశ్వరరావు, కే హనుమంత్, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు బి సుబ్బారావు, కె ఆశీర్వాదం, కే రమేష్ పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బాధిత రైతులు

ప్రజలను మోసం చేసేందుకే టిడిపి మేనిఫెస్టో

ప్రజాశక్తి-రేపల్లె: రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందుకే మహానాడు సాక్షిగా నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోను విడుదల చేశారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు ఆరోపించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, ఆ పార్టీ నాయకులు చేసే అరాచకాలకు ఎన్టీఆర్ ఆత్మ ఘోషిస్తుందని అన్నారు. చంద్రబాబు ప్రజలను మరోమారు మోసగించేందుకు దొంగ మేనిఫెస్టో ప్రకటించారని విమర్శించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసిన ఘనత భారతదేశంలోనే జగనన్నదే అన్నారు. తెలుగు దేశం పార్టీ 2014 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో కనీసం రెండు శాతమైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఎన్నికల సమయంలోనే చంద్రబాబుకు ఎన్టీఆర్ గుర్తుకొస్తారని, ప్రజలను మభ్య పెట్టేందుకు ఆయన పేరుని స్మరిస్తారని విమర్శించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ కట్టా మంగ, వైస్ ఛైర్మన్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణ రావు

మాట్లాడుతున్న కోన రఘుపతి

చంద్రబాబుకు మతిపోయింది: కోన

ప్రజాశక్తి-బాపట్ల

బాబుకు వయోభారంతో చంద్రబాబుకు మతిపోయి ఏం మాట్లాడుతున్నాడో తనకే తెలియడంలేదని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. సోమవారం కోన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు మతి లేని మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. కాపీ పేస్టులతో సరిపెట్టే విధానాన్ని టిడిపి అధినాయకుడు అవలంబించడం సిగ్గుచేటని కోనా అన్నారు. ఆల్ ఫ్రీ అని చెప్పిన బాబు 5ఏళ్ల పాలన ప్రజలకు ఇప్పటికే అర్థమైందన్నారు. ఓటర్ల తీర్పు టిడిపి వైపు మారటం అనేది ఎప్పటికీ జరగదని కోనా రఘుపతి జోస్యం చెప్పారు. సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ డి సీతారామిరెడ్డి, వైసిపి మండల పార్టీ నాయకుడు కోకి రాఘవరెడ్డి, వడ్డిముక్కల డేవిడ్, యజరయ్య పాల్గొన్నారు.

పన్నే లేని ఫ్రైడ్‌కు.. రూ.10 లక్షలతో పైపులైన్

- ఆక్రమణలో ఉన్న మూడు షాపుల తొలగింపు ఊసే లేదు

- ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్న మునిసిపల్ పాలకవర్గం

ప్రజాశక్తి-చీరాల

అడవి పండింది, కాకులు తిన్నాయి అన్న చందంగా తయారైంది మున్సిపల్ అధికారుల పరిస్థితి చూస్తుంటే.. ప్రజల సొమ్మును కాపాడాల్సిన పాలకవర్గమే వాటిని దుర్వినియోగపరిచే విధంగా నిధులను అనధికారికంగా ఇష్టారీతిగా ఖర్చు చేస్తూ ప్రజల సొమ్మును గండి కొడుతున్నారు. ఓవైపు మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి షాపులు నిర్మిస్తుంటే అధికారులు పట్టీపట్టనట్లు చోద్యం చూస్తుండటం మరోవైపు పన్నేలేని ఓ ప్రైవేటు ఫ్రైడ్ స్కూలుకు రూ.10 లక్షల వ్యయంతో పైపులైను నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఇందుకు నిదర్శనంగా మారింది. చీరాల కారంచేడు రహదారిలో ఫ్రైడ్ ప్రైవేట్ స్కూలుకు తాగునీటి సరఫరా చేసేందుకు చీరాల పురపాలక సంఘం రూ.10 లక్షలు ప్రజాధనం కైంకర్యం చేయడానికి రంగం సిద్ధమైంది. గత రెండు మూడు సమావేశాల అజెండాలో ఈ విషయాన్ని పదేపదే మున్సిపల్ ఛైర్మన్ కౌన్సిల్ దృష్టికి తీసుకురావడం, ఈ విషయమై బహిరంగంగా చర్చలు జరగడం వాయిదా వేయడం జరుగుతోంది. మంగళవారం జరగనున్న సాధారణ సమావేశంలో సదరు ప్రైవేటు స్కూలుకు తాగునీటి సరఫరా పేరుతో పురపాలక సంఘం ప్రజాధనం కేటాయించడానికి రంగం సిద్ధమైనట్లు ఆరోపణలు వస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో సాధారణ సమావేశం తాలూకు అజెండా కాపీలను కౌన్సిల్ సభ్యులకు ఛైర్మన్ అందజేయడం జరిగింది.సాగర్ అజెండాలో మూడవ అంశముగా కారంచేడు రోడ్డు లోని ఫ్రైడ్ ఇంటర్నేషనల్ స్కూలు యాజమాన్యం అభ్యర్థన మేరకు పైపులైను నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు కొరకు కౌన్సిల్ దష్టికి తీసుకు వెళుతున్నట్టు స్పష్టమైంది. ప్రభుత్వ పాఠశాలలకు ఏమాత్రం సహకారం అందించని మున్సిపల్ అధికారులు ప్రైవేటు స్కూలు ప్రయోజనాల కోసం ప్రజాధనం కేటాయించడానికి ఏమాత్రం వెనకడుగు వేయడం లేదని తెలుస్తోంది.అయితే 10 లక్షల వ్యయంతో పెద్ద ఎత్తున ప్రైవేట్ స్కూలుకు పైపులను వేసేందుకు రంగం సిద్ధం అయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నేడు కౌన్సిల్ సమావేశం జరగనున్న తరుణంలో కౌన్సిలర్లు ఆమోదిస్తారా? లేక ప్రజాధనం వృథా కాకుండా వాటిని సంరక్షించే దిశలో వ్యతిరేకిస్తారా? వేచి చూడాలి.

పైపు లైను వేయాలంటున్నది ఈ పాఠశాలకే!

చంద్రబాబును విమర్శించే స్థాయి కోనకు లేదు

నరేంద్రవర్మ

ప్రజాశక్తి-బాపట్ల

చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి బాపట్ల శాసనసభ్యుడు కోన రఘుపతికి లేదని బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్రవర్మ మాట్లాడుతూ దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన నీఛ చరిత్ర వైసీపీ పార్టీదన్నారు. మహానాడులో టీడీపీ మ్యానిఫెస్టో చూసి వైసిపికి వెన్నులో వణుకు మొదలైందని అన్నారు. వచ్చే దసరాకు విడుదలచేసే మ్యానిఫెస్టో కి.మీ పంచలు తడవడం ఖాయమన్నారు. బాపట్ల ప్రజలు నిన్ను నమ్మి 2సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇక్కడ ఉన్న సహజ వనరులను దోచుకుని సొంత ఆస్తులు పెంచుకోవడం తప్ప నియోజకవర్గ ప్రజలకు ఏమైనా చేశావా అని నరేంద్రవర్మ ప్రశ్నించారు. ఇసుక మాఫియా, భూ దందాలను ప్రోత్సహిస్తూ మోనార్కుల్లా వ్యవహరిస్తున్న మీ చేష్టలకు మీ పార్టీ నాయకులే భయపడి పారిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. టిడిపి మేనిఫెస్టో మీద పడి ఏడ్వడం కాదు. నిన్ను రెండుసార్లు ఎమ్మెల్యే చేసిన బాపట్ల నియోజకవర్గ ప్రజలకు తాగునీరు, పారిశుధ్యం, ప్రధానంగా దోమల బెడద లేకుండా చర్యలు తీసుకోవడం నీ కనీసం కర్తవ్యం. ముందు అది నిర్వర్తించి ప్రజల్లోకి రావాలన్నారు. చంద్రబాబు వయో భారంతో ఏమి మాట్లాడుతున్నాడో అని వ్యంగ్యంగా మాట్లాడావు, ఇప్పటికైనా మీ ముఖ్యమంత్రిని మా నాయకుడుతోపాటు తిరుమల కొండకు పాదయాత్రగా రమ్మను. ఎవరు ముందుగా కాలినడకన కొండమీదకు చేరుకుంటారో చూద్దామన్నారు. ఇంకోసారి నీ స్థాయి మరచి చంద్రబాబును విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తానికొండ దయా బాబు, గొలపల శ్రీనివాసరావు, ఏపూరి భూపతిరావు, విన్నకోట వీరయ్య నాయుడు, ఇనగంటి గాంధీ, కొల్లూరి వెంకట్రావు, మోదుగుల శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వేగేశన నరేంద్రవర్మ

ఉచిత మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-వేటపాలెం

హృదయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామానగర్‌లోని డాక్టర్ మధు క్లినిక్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం దగ్గర ఆదివారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థిక సాయం అందించిన వారు బైన నీలకంఠేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బైన నందకుమార్, వేసవి దాహార్తిని తీర్చడానికి చలివేంద్రంతో పాటుగా ప్రతి వారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం ఎంతో సంతోషదాయకం అని వైస్ ప్రెసిడెంట్ బొడ్డు శివయ్య అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు మరిన్ని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్గనైజర్ అండ్ ట్రెజరర్ పేరిసెట్ల బ్రహ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బొడ్డు శివయ్య, జనరల్ సెక్రెటరీ గుగ్గిలం శ్రీహరి, ట్రెజరర్ అండ్ ఆర్గనైజర్ పేరిసెట్ల బ్రహ్మయ్య, సభ్యులు డాక్టర్ మధు, బిఎస్ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పెద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వూట్ల రాహుల్, భీమవరపు ధరణీ కుమార్ తదితరులు పాల్గొన్నారు

అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల పాత బస్టాండ్ ఆవరణలో ఉచిత మజ్జిగ పంపిణీ చలివేంద్రాన్ని సోమవారం న్యాయవాది కళ్ళం హరినాథ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళ్ళం హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ భానుడి ప్రతాపంతో భగభగ మండుతున్న వేసవిలో ప్రజలకు చల్లని మజ్జిగ అందించి వారికి ఉపశమనం కలిగిస్తున్న అఖండ ఫౌండేషన్‌కు అభినందనలు తెలిపారు. ఎదుటివారికి నిస్వార్థమైన సేవా కార్యక్రమాల్ని చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తున్న అఖండ కార్యక్రమాల పట్ల అభినందనలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాల పరంపరకు తనవంతు మద్దతును తప్పకుండా అందిస్తానని స్పష్టం చేశారు. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ నేతత్వంలో జరుగుతున్న ఈ ఉచిత మజ్జిగ పంపిణీ చలివేంద్రంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, కార్యదర్శి బాలకృష్ణ తదితరులు నిర్వహణ బాధ్యతలను చేపట్టారు. ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, గొర్ల ఆంజనేయ ప్రసాద్, సీనియర్ అడ్వకేట్ చెల్లా రాజు, కురువ వీరేష్, పలువురు పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభివృద్ధి, వాతావరణ మార్పులపై శిక్షణ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల విస్తరణ శిక్షణా కేంద్రంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ వారి ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ పంచాయతీరాజ్ సహకారంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం, చీరాల, వేటపాలెం, చిన్నగంజాం మండలాల పంచాయతీరాజ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, మాస్టర్ రిసోర్స్ పర్సన్స్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రత్యూష పట్నాయక్, వైస్ ప్రిన్సిపాల్ స్వరూప శోభరాణి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ బిఎస్ నారాయణ బట్టు, బోధన సిబ్బంది కె లలిత, కె శ్రీనివాసరావు, జె సదాశివ కుమారి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం మండలం బుద్దాం గ్రామానికి చెందిన షేక్ బాజీ ఐదు ఎకరాల పొలంలో ఈ నెల 25వ తేదీన దాదాపు 50 మీటర్లు నల్ల మట్టిని అనుమతి లేకుండా అక్రమంగా ఎంపీటీసీ భర్త గొర్ల సుబ్బారావు తరలించారని ఆయన తెలిపారు. సోమవారం కర్లపాలెం తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు కేశవ నారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలా తెలియకుండా అక్రమంగా మట్టిని తవ్విన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరిముల్లా, ముజీర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలి

- సర్క్యులేషన్ పేరుతో కుదింపు సరికాదు
- పెన్షన్, ఇంటి స్థలాలు ఇవ్వాలి
- కలెక్టరేట్ వద్ద ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటీ ధర్నా
- సంఘీభావం తెలిపిన ప్రజా సంఘాల నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(ఎపిడబ్ల్యుజెఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్‌వి.బ్రహ్మం డిమాండ్ చేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద జర్నలిస్ట్ డిమాండ్స్ డేను నిర్వహించారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపై అట్రాస్ కమిటీని నియమించాలని, జర్నలిస్టులకు పెన్షన్లు ఇళ్లస్థలాలు ఇవ్వాలని వంటి డిమాండ్లపై జర్నలిస్టులు ప్లకార్డులు ప్రదర్శించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జరిగిన ధర్నా కార్యక్రమానికి ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.భక్తవత్సలం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకుని కృషి చేయాలన్నారు. పాదయాత్ర సందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులను విస్మరిస్తే వైసిపి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖ ఇటీవల కొత్తగా తీసుకువచ్చిన ఉత్తర్వుతో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ సదుపాయం లేకుండా పోతుందన్నారు. గ్రామీణ ప్రాంతంలో పనిచేసే మండల విలేకరులందరూ అక్రిడిటేషన్ పొందేవారని, సర్క్యులేషన్ పేరుతో నియోజకవర్గానికి రెండుకు తగ్గించారన్నారు. ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు మండల విలేకరికి అక్రిడిటేషన్ ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చినా జిల్లాల కమిటీలకు ఆదేశాలు అందకపోవడంతో ఆ హామీ అమలు కావడం లేదన్నారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీని నియమించాలని జర్నలిస్టులపై దాడులను నివారించేందుకు రాష్ట్ర హోంశాఖ మంత్రి నేతృత్వంలో హైపవర్ కమిటీ, ఎస్‌పిల ఆధ్వర్యంలో జిల్లాల్లో కమిటీలు వేసేందుకు ఉత్తర్వులు ఇచ్చినా కమిటీలను నియమించడం లేదన్నారు. తక్షణమే జర్నలిస్టులపై దాడుల నివారణకు వీలుగా హైపవర్ కమిటీని, జిల్లాల్లో ఎస్‌పి ఆధ్వర్యంలో కమిటీలను నియమించాలన్నారు. జర్నలిస్టులకు గృహవసతి కల్పిస్తామని ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు వీలుగా అర్హులైన జర్నలిస్టులకు గృహవసతి కల్పించాలన్నారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వి బ్రహ్మం మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టులకు ప్రభుత్వాలు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు ఒక కమిటీని నియమించాలన్నారు. కార్మిక శాఖ పరిధిలో అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు కల్పిస్తున్న బీమా పథకం జర్నలిస్టులకు వర్తింప చేసేందుకు వీలుగా కార్మిక శాఖ కమిషనర్ పంపిన ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ ఏర్పాటు చేయాలని, రూ.50 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కారసాల అశోక్ బాబు, ఎపిఇజెఎ అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి, బట్టు బాలాజీ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, విద్యార్థి జెఎసి అధ్యక్షులు రాయపాటి జగదీష్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ సంఘీభావం ప్రకటించి ప్రసంగించారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రముఖ గాయకులు, సీనియర్ జర్నలిస్టు నూకతోటి శరత్‌బాబు ఆలపించిన గీతం ఆలోచింపజేసింది. అనంతరం కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టివి5 స్టాఫ్ రిపోర్టర్ ఎస్.జనార్దన్, సీనియర్ జర్నలిస్టులు బి.భాస్కర్ రెడ్డి, డాక్టర్ నూకతోటి రవికుమార్, ఎపిడబ్ల్యుజెఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఆర్‌వి రాజశేఖర్, మహాన్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దిలీప్ కుమార్, వెంకట్రావు, ఎం.అంజయ్య, పి9 ఎమ్‌డి కిరణ్, అంగలకుర్తి ప్రసాద్, జిల్లా కోశాధికారి ఎల్.రాజు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న జర్నలిస్టులు

అర్జీలు అందజేత

జర్నలిస్టుల సమస్యలపై జిల్లాలోని కనిగిరిలో ఆర్డీవో అజయ్‌కుమార్‌కు జర్నలిస్టులు అర్జీ ఇచ్చారు. గిద్దలూరు, కొండపిలో తహశీల్దార్లకు అర్జీలు అందజేశారు.

మేనేజర్ శ్రీహరికి అర్జీ ఇస్తున్న సిపిఎం నాయకులు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, శివారు కాలనీలకు ట్యాంకర్ల ద్వారా మూడు రోజులకోసారి నీటిని సరఫరా చేయాలని కోరుతూ సిపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నగర కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ నగరంలో ప్రజలు తాగునీటికి పలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శివారు కాలనీలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీరు ఐదు రోజుల నుంచి వారం రోజులు కూడా పడుతోందని వివరించారు. నీరు సక్రమంగా అందక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి కాలంలో శివారు కాలనీలకు ట్యాంకర్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కార్పొరేషన్ మేనేజర్ పి శ్రీహరికి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నగర కమిటీ సభ్యులు దారా వెంకటేశ్వర్లు, శ్రీరామ శ్రీనివాసులు, ఐద్వా నాయకులు దారా మధురవాణి, శ్రీధర అనిత, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసరావు

'ఉపాస్'లో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలులోని ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స జరిగింది. అన్నవాహిక మూసుకుపోయిన వ్యక్తికి డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేసిన ఆపరేషన్ విజయవంతమైంది. ఈ సందర్భంగా సోమవారం హాస్పిటల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. ఎన్.కె.రోసన్ అనే వ్యక్తికి ఎకలేషియా కార్డియామయోటమీ వల్ల కడుపులోకి వెళ్లే అన్నవాహిక మూసుకుపోయింది. దీంతో ఆయన ఆహారం తీసుకున్నా.. కడుపులోకి వెల్లకేక వాంతుల ద్వారా బయటకి వస్తుంది. 6 సంవత్సరాల నుండి రోసన్ ఈ సమస్యతో బాధ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సంప్రదించగా గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, అడ్వాన్స్ ల్యాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసరావు పేషెంట్‌కు తగిన వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి.. ఇది ఎకలేషియా కార్డియామయోటమి అని నిర్ధారించారు. తప్పనిసరిగా సర్జరీ చేయాలని, నొప్పి లేకుండా అడ్వాన్స్ ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో చేయవచ్చని పేషెంట్‌కు ధైర్యం చెప్పి.. సర్జరీ చేశారు. హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది క్లిష్టమైన సర్జరీ అని, దీనిని అడ్వాన్స్ ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో నొప్పి లేకుండా సర్జరీ చేశామని వివరించారు. మూడు రోజుల్లోనే రోగి సాధారణ జీవనం గడపవచ్చన్నారు. ఇటువంటి క్లిష్టమైన సర్జరీ చేయడం ఉపాస్‌కు ఒక మైలురాయి అని తెలిపారు. విలేకరుల సమావేశంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ చివుకుల శ్రీధర్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను ఇబ్బంది పెడితే సహించను

ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులను ఇబ్బంది పెడితే సహించబోమని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రైవేటు కళాశాలలను హెచ్చరించారు. జగనన్న విద్యాదీవెనపై సోమవారం జిల్లాలోని ప్రైవేటు కాలేజీల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి శాఖల ఏడబ్ల్యులు, సిఇఒలతో కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలు రాసేందుకు హాల్ టికెట్లు ఇస్తామని, సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను ఇబ్బంది పెడితే ఆయా కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జగనన్న విద్యాదీవెన పథకంలో ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుండటంతో విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావద్దని స్పష్టం చేశారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని పెండింగ్ నిధులను ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. అప్పటికీ ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. అన్ని ప్రైవేటు కాలేజీలలో కూడా ఉన్నత చదువులు, వాటి ఆధారంగా ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు వివరించేలా కెరీర్ కౌన్సిలింగ్ విభాగాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్వ విద్యార్థుల వివరాలను, వారికి లభించిన ఉద్యోగాల డేటాను అన్ని కళాశాలలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఎస్‌.సి., ఎస్‌.టి.. బి.సి. హాస్టళ్లలో 2022-23 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన 101 మంది విద్యార్థులకు సోమవారం స్పందన హాలులో ప్రతిభా పురస్కారాలను కలెక్టర్ ప్రదానం చేశారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

వ్యాక్సిన్ వేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

హజ్ కమిటీ ఆధ్వర్యంలో హజ్ వెళ్లే ముస్లిములకు వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమం సోమవారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు ప్రణీత్ రెడ్డి పాల్గొని వ్యాక్సిన్లు పంపిణీ చేశారు. హజ్‌కు వెళ్లే ముస్లిములకు అభినందనలు తెలిపారు. ముస్లిములకు వైసిపి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు.

'ప్రతిపక్షాలను రెచ్చగొట్టొద్దు..'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రతిపక్షాలను రెచ్చగొట్టే ఫ్లెక్సీ రాజకీయాలను అధికార పక్షం మానుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ పేర్కొన్నారు. ఒంగోలులో గత రెండు రోజుల నుండి అధికార పక్షం వైసిపి ఆధ్వర్యంలో పెత్తందారులకు పేదలకు మధ్య యుద్ధమని ఫ్లెక్సీలు ఏర్పాటు అందులో ప్రతిపక్ష నాయకులు ఫోటోలను కించపరుస్తూ ముద్రించడం దారుణమన్నారు. ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పాలన్నారు. ప్రతిపక్ష నాయకులను హేళన చేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే ప్రశాంతంగా ఉండే ఒంగోలు అనేక అల్లర్లకు ప్రత్యక్షంగా కారణమవుతుందన్నారు. వీటిని తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. వైసిపి ఫ్లెక్సీలకు పోలీసుల దగ్గరుండి కాపలా ఉండటం, ప్రతిపక్షాలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడం సిగ్గుచేటన్నారు. ఒకపక్క ఫ్లెక్సీలను నిషేధిస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి మరో పక్క ఫ్లెక్సీలను ప్రోత్సహించడం రెండు నాలుకల ధోరణికి నిదర్శనమన్నారు. ఒంగోలు నగరంలో అల్లర్లు జరగకుండా జిల్లా ఎస్‌పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని., ఇరుపక్షాల ఫ్లెక్సీలను తొలగించాలని లేదా ఇరుపక్షాల ఫ్లెక్సీలను ఉంచాలన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు హెచ్చరించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం అన్ని మస్టర్ కేంద్రాలలో ఆందోళనలు చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికులకు కనీసం పనిముట్లు కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చీపుర్లు, డబ్బాలు, పుస్కెట్లు ఇవ్వడం లేదని తెలిపారు. వెంటనే కార్మికులకు పనిముట్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబసభ్యులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. చనిపోయిన కార్మికులకు బదులు వారి కుటుంబసభ్యులకు పనిచేసుకునే అవకాశం ఇవ్వకపోతే తీవ్రస్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కోవిడ్ కార్మికులకు గత ఐదు మాసాలుగా రావాల్సిన వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్మికుల పిఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కోవిడ్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చి వారికి వేతన సవరణ చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న శ్రీరామశ్రీనివాసరావు